www.eenadupratibha.net

# SSC - PRASAR BHARATI

## Concerned Language and Literature

## Paper - II

## Held on 02-06-2013

(E) ENGLISH / (ड) अंग्रेजी Paper II (A)

1. Make a précis, in about one-third, of the following passage. 30

In the relative static societies before modernism, many workers would often inherit or take up a single lifelong position in the workforce, and the concept of an unfolding career had little or no meaning. With new ideas of progress and of the habits of individualist self-betterment, careers became possible, if not expected.

Once you have decided on your career and completed the course of study, you need to look for a job. In order to decide the sort of job you would like to undertake it is sometimes advisable to contact career consultants who would help you to understand the challenges involved in starting a new job. Consultants who take up too many diverse areas may lose focus and may not be able to deliver the goods. However, many consultancies have success stories and can help plan your ventures.

It has been estimated that most jobs are not advertised in a competitive job market. Most employers actually expect applicants to take the initiative. It can be cost effective for the employer to draw on a limited but well-qualified and motivated "self-referred" pool of candidates.

If you decide to take this creative approach to job search, remember that thorough research is vital to success. A small number of well-targeted applications is more likely to produce results than wasting paper and postage on mass mailing.

www.eenadupratibha.net

3\.

You will need to look beyond the recruitment sections of the local and national press to the general business sections. Where have new contracts been awarded, which organizations are expanding, who is reporting record profits and which companies are moving into your area or developing a particular product ? Research thoroughly. What is the focus of individual companies ? What do they look for in graduates ?

Build up a network of contacts. Usually people are happy to talk about their areas of work and can provide you with further, perhaps even more relevant contacts. Academic staff may have excellent links with the local industry and commerce, which could help you develop your network.

Telephone before you send a letter, so that your application does not arrive on the wrong person's desk. Clearly state what job area you are interested in. Say why you have chosen to apply to that particular organization. Demonstrate that you know something about them, their products and/or services.

You will need to convince the employer that you can do the job for which you are applying. The style and tone of your letter should be persuasive. State when you are available for an interview or discussion. Make a phone call a few days later to demonstrate your commitment and enthusiasm.

2\. As a client you have not been able to repay the loan taken from your bank in the stipulated time and the bank has charged penal interest. Write a letter to the Bank Manager requesting him to waive off the additional interest/penalty. 30

www.eenadupratibha.net

3. Read the following passage and answer the questions given below :

At present girls benefit less than boys from many of the educational opportunities, despite improvement in the last decade. At school, girls study markedly different subjects from boys. They tend to take arts instead of sciences, for example; and office studies rather than technical drawing. Although they do better than boys at junior school level, girls are overtaken at senior secondary level. And there are only half as many girls as boys in higher education colleges. In addition, girls are less ambitious when planning their careers. They tend to restrict their choice to a narrower range of jobs, such as secretaries, receptionists, nurses and teachers.

All this is caused not so much by conscious discrimination as by the deep-rooted assumption in the minds of many parents, employers and pupils themselves that girls are less suited for certain subjects and careers than boys. It is also pointed out that, as most of them will marry, their education is less important.

A survey on 'Curriculum Differences for Boys and Girls' was done in Britain. It is confirmed that traditional assumptions were influencing the pattern of subjects studied at secondary schools. It is also confirmed that these patterns were supported by the majority of parents, teachers, employers and pupils. The survey concluded : 'It may be that society can justify the striking differences that exist between the subjects studied by boys and girls in secondary schools, but it is more likely that a society that needs to develop to the full the talents and skills of all its people will find the discrepancies disturbing.'

30

www.eenadupratibha.net

***Questions :*** 8×5=40

(a) Do you agree with the statement that girls benefit less than boys from the educational opportunities ? Give reasons for your answer.

(b) Complete the following statements :

(i) While choosing their subjects at school, most of the girls opt for ______________ .

(ii) Girls restrict their choice to a narrower range of jobs because ____________ .

(c) What opinion do most parents and employers have about careers for girls and why ?

(d) Give a suitable title to the passage.

(e) Fill in the blanks with suitable words, using one word in one space.

At present girls do not benefit as __________ (1) as the boys do from the educational opportunities __________ (2) by the society in Britain. This is __________ (3) from the subjects girls __________ (4) for their study at schools, their __________ (5) at senior higher secondary level, their enrolment in __________ (6) education and their choice of career. Conscious discrimination, but more than __________ (7) traditional assumption in the __________ (8) of many are the main causes for these disturbing differences between boys and girls.

www.eenadupratibha.net

www.eenadupratibha.net

(V) TELUGU / (ड) तेलुगु    Paper II (B)

1. ఈ కింది గద్యాంశాన్ని చదివి, మూడోవంతునకు సంగ్రహించిరాయండి : 30

గౌతమ బుద్ధుడు చారిత్రక పురుషుడైనా అవతారమూర్తిగా భారతీయులు విశ్వసిస్తున్నారు. లుంబినీవనంలో కన్ను తెరిచి, కుశి నగరంలో, కన్ను మూసిన ఆ కరుణామూర్తి నిర్యాణం చెంది 2500 సంవత్సరాలు గడిచినా, ఆయన సందేశం ఈ అణ్వస్త్ర యుగంలో అఖిల ప్రపంచవాసులకు అమృత భిక్ష. ఆ మహానుభావుని కరుణావాహినిలో జాతి ఓలలాడింది. ఆయన అహింసాలహరిలో భారతావని పులకించింది.

గౌతముని బోధ ఆధ్యాత్మిక క్షేత్రంలో కూడా ప్రజాస్వామ్యానికి పునాదులు వేసింది. మానవైక్య ప్రేమ దర్శనాన్ని అపూర్వమనోహరంగా నిరూపించిన తథాగతుని జీవిత బోధ మానవ జాతికి నిరంతర ఆశాజ్యోతి. నిష్కామకర్మకు ఆయన జీవితం మధుర వ్యాఖ్యానమని స్వామి వివేకానంద బుద్ధుని కీర్తించాడు.

సిద్ధార్థునిలో జిజ్ఞాసాంకురం ఉదయించడంతో సత్యాన్వేషణ తత్పరతతో సకల భోగభాగ్యాలను విడిచి, పరివ్రాజకుడై సంబుద్ధుడైన తరువాత మానవాళికి తాను సాక్షాత్కారం చేసికొన్న జ్ఞానజ్యోతిని అందించాడు.

ఆయన జీవితం మహిమాన్వితం. ఆయన వ్యక్తిత్వం అపూర్వం. ఆయన వాణి మనోజ్ఞం, జ్ఞాన స్వరూపమే బుద్ధ స్వరూపం. ఆ జ్ఞానం నాటి సమాజంలో నవచైతన్యాన్ని కలిగించింది. దుఃఖ పరంపరకు మూలమై, సంకుచిత ఆత్మ భావకారణమై విశ్వజీవన సాగరం నుంచి తనను ప్రత్యేక వ్యక్తిగా భావింపజేసే అవిద్య నుంచి విముక్తి పొందించే ధర్మపథాన్ని గౌతముడు ఉపదేశించాడు. ఆయన పొందిన సంబుద్ధి సంప్రదాయం నుంచి గాని, గ్రంథాల నుంచి గాని లభించేది కాదు. అది సాక్షాత్కారం. అవిద్యా ముక్తే జీవన రంగంలో మానవుడు సాధించదగిన పరమలక్ష్యమని ఆయన భావన.

బుద్ధుడు సారనాథ్‌లో ఐదుగురు శిష్యులకు ఒసర్చిన తొలి ధర్మబోధ 'ధర్మచక్ర ప్రవర్తనం'గా ప్రసిద్ధి వహించింది. లోకమంతా దుఃఖమయమని తృష్ణే దుఃఖానికి కారణమని, తృష్ణను జయిస్తే దుఃఖనివారణ సాధ్యమని అష్టాంగ మార్గానుసరణమే దుఃఖ నిరోధ మార్గమని బుద్ధుడు ప్రవచించిన నాలుగు విషయాలు చతురార్య సత్యాలుగా బౌద్ధులు పరిగణిస్తున్నారు. సమ్యక్ దృష్టి, సమ్యక్ నిశ్చయం, సమ్యక్ వాక్కు, సమ్యక్ కర్మ, సమ్యక్ జీవనం, సమ్యక్ యత్నం, సమ్యక్ ఆలోచన, సమ్యక్ సమాధి

www.eenadupratibha.net

అష్టాంగాలు. అత్యంత విషయలౌల్యం, శరీరాన్ని శుష్కింపజేసే కఠోర తపస్సు ఉపవాసాలు ఈ రెండూ నిష్ప్రయోజనాలేనవి, ఈ రెండింటిలోని 'అతి' ని విసర్జించి మధ్యేమార్గంలో సంచరించాలని భావించి మధ్యమ మార్గంగా అష్టాంగ మార్గాన్ని బోధించాడు.

బుద్ధుని ధర్మానికి మానవుడు కేంద్రం. ఈశ్వరుడు, ఆత్మలతో నిమిత్తం లేదు. క్రతు కలాపాలతో పనిలేదు. మానవాభ్యుదయం, సమాజ శ్రేయం, శాంతిస్థాపన మొదలైన మౌలిక అంశాలకు ప్రాముఖ్యం ఇచ్చి అహింసా ధర్మాన్ని, ప్రేమ తత్వాన్ని బోధించాడు. బౌద్ధం మానవీయ సంస్కృతి, సమత, సౌభ్రాత్రం, స్వయం కృషి మొదలైన భావనలకు ప్రాధాన్యం ఇచ్చింది.

బుద్ధుని సందేశం విశ్వజనీనం. బుద్ధుని బోధ నైతిక రుజువర్తన గలది. భౌతిక, నైతిక, ఆధ్యాత్మిక సత్యాలను అవగాహన చేసుకోవటం, వాటిని ఆచరణలో పెట్టడం బౌద్ధధర్మంలో విశేషం. బుద్ధుని బోధనలో శీలం, ప్రజ్ఞ, కరుణ త్రిరత్నాలవంటివి.

బుద్ధుని ధర్మం యొక్క మౌలిక ప్రబోధం-సమత. క్షురక వృత్తి చేసే ఉపాలి, పారిశుద్ధ్య వృత్తి నిర్వహించే సునీతుడు, అంటరాని వారిగా సమాజం పరిగణించిన సుప్పియ, పోషకులు, సుప్రబుద్ధుడనే కుష్ఠురోగి, ఘో  ఘోరపాతకుడైన అంగులీమాలుడు, నగర వేశ్య అమ్రపాలి, కులీనులు సమ్రాట్టులు అందరూ బౌద్ధ ధర్మంలో సమానులే, బుద్ధుడు-ధర్మం-సంఘం అనే త్రిశరణాలు నేటికీ మానవాళికి మార్గదర్శకాలు.

2. కింద సూచించిన పేరు, చిరునామాలతో విషయాన్ని వివరిస్తూ ఒక లేఖ రాయండి.

ఢిల్లీలో ఉంటున్న పృథ్వీరాజ్ ఇటీవల దర్శించిన చారిత్రాత్మక ప్రదేశాన్ని, విశేషాలను తెలుపుతూ హైదరాబాద్‌లో ఉంటున్న తన మిత్రుడు నవీన్‌కి రాస్తున్నట్లుగా ఒక లేఖ. 30

3. కింది గద్యాభాగాన్ని చదివి, దాని కింద ఇచ్చిన ప్రశ్నలన్నింటికి సమాధానాలు రాయండి. 5×8=40

మన దేశంలో అక్షరాస్యుల సంఖ్య చాలా తక్కువ. నూటికి నలభై మంది మాత్రమే అక్షరాస్యులు. జనతా ప్రభుత్వ పాలనలో విద్యా ప్రణాళిక రూపొందించబడినది. వారి లక్ష్య సిద్ధి నెరవేరకముందే ఆ ప్రభుత్వం పతనమైనది. తరువాత కాంగ్రెస్ (ఐ) ప్రభుత్వం నిరక్షరాస్యుల సంఖ్య తగ్గించుటకు కృషి సాగిస్తున్నది. ప్రజాస్వామ్య పరిపాలన గల మన దేశంలో అక్షరాస్యత సంఖ్య తక్కువగా ఉండుట చాలా

ప్రమాదకరం. కాబట్టి నిరక్ష్యరాస్యతను నిర్మూలించుటకు మన ప్రభుత్వం అనేక కార్యక్రమాలను రూపొందించినది. ఏడవ పంచవర్ష ప్రణాళికలో దేశమంతా ఒకే విధమైన పాఠ్యప్రణాళికలను, అమలు చేసే ప్రయత్నం జరిగింది. వృత్తి విద్యాపథకాలను ఏర్పాటు చేసారు. ప్రతి విద్యార్థికి ఒక వృత్తి నేర్పడం, ప్రతిభావంతులకు ప్రత్యేక ప్రోత్సాహక పథకాలను అమలు చేయటం జరిగింది. వయోజనులకు ఉన్నత విద్య నభ్యసించుటలో కూడా సహాయపడే పోస్టల్ కోచింగ్, ఓపెన్ యూనివర్సిటీలు కృషి చేస్తున్నాయి.

జాతిపిత గాంధీజీ జన్మదినోత్సవం అయిన అక్టోబరు 2 వ తేదీ నుంచి "భారత జ్ఞాన విజ్ఞానమాత" అనే ఒక దళం దేశమంతటా పర్యటిస్తుంది. నిరక్షరాశ్యతా నిర్మూలనకు ఈ ఉద్యమం తల పెట్టారు. "నేషనల్ లిటరసీ మిషన్ అథారిటీ" దీని అమలు బాధ్యతలు చేపట్టినది. దేశంలో అక్షరాస్యతను అధికం చేయుటకు ఈ ఉద్యమం ఉద్దేశింపబడినది. ఈ ఉద్యమంలోని సభ్యులు మొత్తం అయిదు వందల జట్లుగా విడిపోయారు. ప్రతి జట్టులోను వివిధ రంగాలకు చెందిన కళాకారులు, విద్యావేత్తలు, శాస్త్రవేత్తలు ఉన్నారు. నలభై రోజులలో దేశంలోని అన్ని జిల్లాలకు వీరు పర్యటించారు. దాదాపు అరవై వేల గ్రామాలలో వీరు అక్షరాస్యత కార్యక్రమం చేపట్టినారు.

ఈ ఉద్యమ సభ్యులు మొదట పల్లె ప్రాంతాల ప్రజల స్థితి గతులను అధ్యయనం చేసినారు. తరువాత వారి సామాజిక పరిస్థితులను గురించి తెలుసుకొన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల మందిని అక్షరాస్యులను  చేయాలని ఇరవై లక్షల మంది వాలంటీర్లను సిద్ధం చేసి అక్షరాస్యతను పెంచడానికి కృషి చేసారు. ఈ కార్యక్రమాన్ని మూడు దశలలో నిర్వహించారు. మొదటి తరగతిలో తరగతుల నిర్వహణ ప్రదర్శనలు ఉన్నాయి. అక్షరాశ్యత ఎందుకు అన్న విషయాన్ని ఇక్కడ చర్చించారు. మనం నివసిస్తున్న ప్రపంచం అన్నది మరొక చర్చనీయాంశం. ఇది గ్రామవాసులలో శాస్త్రీయ దృక్పథానికి దోహదం చేస్తుంది. "స్త్రీలు-విద్య" "ఆరోగ్యం" అనే విషయాలను గురించి తరగతులను నిర్వహించారు. ఈ విషయాలను గ్రామస్థులకు బోధన చేయడానికి రెండున్నర లక్షల వాలంటీర్లకు శిక్షణ నిచ్చారు. రెండవ దశలో రోజూ గంటన్నర పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో అక్షరాస్యత, శాస్త్రీయ దృక్పథం, జాతీయ సమైక్యతను ప్రబోధించే నాటకాలు, పాటలు ప్రదర్శించారు. మూడవ దశలో చదవడం, రాయడం నేర్పించారు. దీని వలన గ్రామవాసులకు జాతీయ విషయాల పట్ల మంచి అవగాహన శక్తి ఏర్పడుతుంది.

నిరక్షరాశ్యులను అక్షరాశ్యులను చేసే ప్రయత్నంలో ప్రతికలు, రేడియో, దూరదర్శన్‌లు గొప్ప కృషి చేస్తున్నాయి. చదువుట, రాయుట, పనిచేయుట, బతుకు తెరువు, నేర్చుకొనుట వలన ప్రజల జీవన ప్రమాణాలు పెంపొందుటతోపాటు దేశ ఆర్థికాభివృద్ధికి పురోగతి కలుగుతుంది. ప్రజలలో విద్యాభివృద్ధి

జరుగుట వలన వారిలో ఇప్పటికి నెలకొని ఉన్న మూఢ నమ్మకాలు న్యూనతా భావాలు వంటివి తొలగిపోతాయి. ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు హక్కు జీవగఱ్ఱ. ప్రజలు విద్యావంతులై పవిత్రమైన ఓటు హక్కు విలువలను సద్వినియోగపరుచుకొనుట ద్వారా మంచి ప్రభుత్వాలను తనుకు తాము నిర్మించుకొనుటతో పాటు ఆ ప్రభుత్వాలకు తమ అండదండలు అందించ గలరు.

నిరక్షరాస్యతా నిర్మూలనలో విద్యావంతులైన యువతీయువకులు సేవాభావంతో కృషి చెయ్యాలి. ప్రతి విద్యావంతుడు ముఖ్యంగా నిరుద్యోగులు పల్లె ప్రాంతాలకు వెళ్ళి అక్కడి నిరక్షరాశ్యులను కొందరిని అక్షరాశ్యులుగా చేయుటకు కృషి చేయాలి. విద్యావంతులందరు తమ తమ బేధ భావాలను వదలి ప్రతి ఒక్కరు మరొకరికి విద్యాదానం చేయండి ! **(Each one and teach one)** అనే సూక్తిని అమలు జరిపితే మనం కలలుగంటున్న విద్యా సంపదలలో మన దేశం మహోజ్జ్వల చరిత్రతో తులతూగ గలదు. అక్షరాస్య దేశాల వరుసలో భారత దేశం భవిష్యత్తులోనైనా అగ్రగామిగా నిలువగలదని ఆశిద్దాం !

ప్రశ్నలు :

**(i)** మన ప్రభుత్వం నిరక్షరాశ్యతను నిర్మూలించుటకు రూపొందించిన కొన్ని కార్యక్రమాలనూ, సాధనలనూ పేర్కొనండి.

**(ii)** "భారత జ్ఞాన విజ్ఞానమాత" అనే ఉద్యమం గురించి చెప్పండి.

**(iii)** ఈ ఉద్యమం దశలవారిగా నిర్వహించిన పనులను క్లుప్తంగా వివరించండి.

**(iv)** విద్యవలన కలిగే ప్రయోజనాలను వివరించండి.

**(v)** నిరక్షరాశ్యతా నిర్మూలనలో విద్యావంతుల బాధ్యతలను పేర్కొనండి.

www.eenadupratibha.net